సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

కుభీర్ : పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

కుభీర్, ఫిబ్రవరి 25: మండలంలోని బెల్గాం, అంతర్ని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులు రూ.4.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం మండల నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. బెల్గాంలో సంతోష్ పటేల్, జావీద్‌ఖాన్, విలాస్, వివేకానంద, సతీశ్, వినోద్‌తో పాటు అంతర్నిలో జేపీఎస్ విజయ్‌కుమార్, జాదవ్ మాధవ్‌రావు, దగ్డే దేవీదాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం, ఫిబ్రవరి 25 : మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం మంజూరైన నిధులతో మెయిన్ రోడ్డు నుంచి గ్రామ పంచాయతీ వరకు కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం బీజేపీ నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, ఓబీసీ మండల మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు రాజు, దోమల భోజన్న, మాజీ సర్పంచ్ శైలజ, మాజీ ఉప సర్పంచ్ సురేందర్, వీడీసీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, యువ నాయకులు సాయికుమార్, మనోజ్ కుమార్, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, ఫిబ్రవరి, 25 : మండలంలోని దౌనెల్లి గ్రామంలో రూ. 4లక్షలతో ఆదివారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, తాజా మాజీ సర్పంచ్ ఎండీ అహ్మద్, బీఆర్ఎస్ మైనార్టీ మండలాధ్యక్షుడు ఖదీర్, మాజీ సర్పంచ్ ఎండీ అహ్మద్, వీడీసీ చైర్మన్ చిన్నోల్ల గంగాధర్, షేక్ సమీర్, రాజేశ్వర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓలాలో..

మండలంలోని ఓలా గ్రామంలో రూ. 8 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ అప్క గజ్జారాం ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎంపీటీసీ రవి, కో ఆప్షన్ సభ్యుడు గౌస్, పసుల నవీన్, వేముల సాయి, నర్సింహులు తదితరులున్నారు.

జయప్రదం చేయండి

ఖానాపూర్ , ఫిబ్రవరి 25: తెలంగాణ ప్రగతీ శీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునారికారి రాజేశ్ అన్నారు. అదివారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఈనెల 27న భైంసా పట్టణంలోని కేఎస్ గార్డెన్‌లో నిర్వహించే సభకు ఐఎఫ్ టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర ముఖ్యనేతలు హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో బీడీ కార్మికులు హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దుర్గం లింగన్న, చిన్న రాజన్న, మాలావత్ జేవిండ్, ప్రసాద్ తదితరులున్నారు.

జాతరల సందడి..

- నిర్మల్ జిల్లాకు ఆధ్యాత్మిక వైభవం
- ఊరూరా ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- మొక్కులు చెల్లించుకుంటన్న భక్తులు
- బోనాల సమర్పణ, సహపంక్తి భోజనాలు

కుంటాల, ఫిబ్రవరి 25 : మండలంలోని పెంచికల్‌పాడ్‌లో నేటి నుంచి 28 వరకు శివ పంచాయతీ మహాదేవ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగుతాయని పరిసర ప్రాంత భక్తులు హాజరు కావాలని ఆలయ సభ్యులు కోరారు. మొదటి రోజు వేద పండితుడు సంజయ్ శర్మతో మహాగణపతి పూజ, పంచగవ్య సంస్కారం, రక్షాబంధనం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, నవగ్రహ కలశ స్థాపన పూజ, అగ్ని ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హవనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు.

పెద్దమ్మ తల్లి ఆలయ జాతర

పెంబి, ఫిబ్రవరి 25: మండలంలోని మందపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి కల్యాణమహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. పెంబితో పాటు ఇతర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మల్లన్న జాతర

ముథోల్, ఫిబ్రవరి, 25: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మల్లన్న జాతర కొనసాగుతున్నది. ఆదివారం మల్లన్న ఊరేగింపు, దేవుడి పల్లకీ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మల్లన్నను భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అంతకముందు ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు చేసి నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు.

పోచమ్మకు బోనాల సమర్పణ

దస్తురాబాద్, ఫిబ్రవరి 25: మండల కేంద్రంతో పాటు పలు గ్రా మాల్లోని పోచమ్మ ఆలయాల్లో మహిళలు ఆదివారం చలి బోనాలను సమర్పించారు. భక్తి శ్రద్ధలతో బోనాలు నెత్తిన ఎత్తుకొని కాలినడక ఆలయాలకు చేరుకున్నారు. బోనాలు, నైవేద్యాలను సమర్పించి, మొ క్కులను తీర్చుకున్నారు. మండలలంలోని భూత్కూర్ గ్రామంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని, అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

కనుల పండువగా భీమన్న జాతర

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 25: ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాలతో పాటు రాజురా గ్రామంలో గుట్టపైన భీమన్న జాతర కనుల పండువగా సాగింది. నాలుగు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం భీమన్న దేవుడి చట్టు పక్కల గ్రామాల ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీర్నంది, ఎక్బాల్ పూర్ గ్రామాల్లో కూడా భీమన్న పండుగ నిర్వహించారు. అయా ఆల యాల్లో అన్నదానం చేశారు.

సోన్: విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఎల్లమ్మ తల్లికి బోనాలు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 25: మండలంలోని వడ్యాల్ గ్రామ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం గౌడకుల సంఘ సభ్యులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా గౌడ కుల సంఘ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మంగళవారం మహా అన్నదాన కార్యక్రమంతో వార్షికోత్సవం ముగుస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

సోన్, ఫిబ్రవరి 25: సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి పెద్దమ్మ తల్లి ఆలయం వరకు పెద్దమ్మ తల్లి ఉత్సవాల ఊరేగింపు నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చారు. మంగళహారలతో మహిళలు శోభాయాత్రలో పాల్గొన్నారు. సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు, అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బీరప్ప కల్యాణోత్సవ వేడుకలు ప్రారంభం

భైంసాటౌన్, ఫిబ్రవరి 25 : మండలంలోని దేగాం గ్రామంలో కురుమ సంఘం సభ్యులు బీరప్ప కల్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం ప్రారంభించారు. లింగాల అభిషేకం కార్యక్రమాన్ని ఆటాపాటలతో ఊరేగింపుగా వెళ్లి నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ టేకుల బాబు, క్యాషియర్ టేకుల పోతన్న, అధ్యక్షుడు కనకాపూర్ మల్లేశ్ , కౌడేకర్ సాయినాథ్, కరండే లక్ష్మణ్, లింగన్న, పండరి, గ్రామప్రజలు పాల్గొన్నారు.



బంగారాన్ని సమర్పిస్తున్న బీజేపీ కార్యవర్గ సభ్యుడు మోహన్ రావు పటేల్

భైంసాటౌన్: లింగాల అభిషేకానికి వెళ్తున్న కురుమ సంఘం సభ్యులు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా శ్రీసాయి పాఠశాల వార్షికోత్సవం

మామడ, ఫిబ్రవరి 25: మండలంలోని పొన్కల్ శ్రీసాయి మోడల్ స్కూల్ 20వ వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పలువురు వక్తలు హాజరై మాట్లాడారు. విద్యార్థి దశనుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలతో పాటు తల్లి దండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిలివేరి అశోక్, మేనేజ్‌మెంట్ సభ్యులు కొరిపెల్లి సుధాకర్‌రెడ్డి, గంగాధర్, భూమారెడ్డి, నాయకులు భూమేశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, రాజరెడ్డి, ముత్యం, గంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

వేదం శ్రీనివాస్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి

భైంసా, ఫిబ్రవరి 25: భైంసా పట్టణానికి చెందిన వేదం విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. విద్యారంగం, సామాజిక సేవ, యునైటెడ్ నేషన్స్ ఎకడమిక్ ఇంపాక్ట్ కార్యక్రమంలో, అతడి భాగస్వామ్యానికి గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేసింది. బెంగళూరులోని హిల్స్ హోటల్‌లో వైస్ చాన్స్‌లర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు, పలువురు అభిమానులు, పాఠశాల సిబ్బంది శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

మామడ, ఫిబ్రవరి 25: మండలంలోని ఆదర్శనగర్ వాసి బరు కుంట పెద్ద సాయన్నకు చెందిన ఆవు విద్యుదాఘాతంతో మృతి చెందింది. గ్రామ శివారులోని పంట పొలంలో మేత మేస్తుండగా ఆదివారం, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.30వేల వరకు ఉంటుందని, ప్ర భుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అద్దెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

గొప్ప సాహితీవేత్త అన్నబావుసాటే

ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్

తానూర్, ఫిబ్రవరి, 25 : ప్రపంచంలోనే గొప్ప సాహితీవేత్త అన్నబావుసాటే అని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో అన్నబావుసాటే విగ్రహాన్ని ఎమ్మెల్యే రామారావుపటేల్, అన్నబావుసాటే మనుమడు సచిన్ సాటే ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి అన్నబావుసాటే సంఘం ముథోల్ తాలుకా సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావుపటేల్ మాట్లాడుతూ అన్నాబావుసాటే రచనలు దేశ విదేశాల్లో మంచి ప్రజా ఆదరణ పొందాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారి కోసం ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం అందరం శ్రమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముథోల్ తాలుకా అన్నబావుసాటే సంఘం అధ్యక్షుడు ఉత్తం బాలేరావు, బీజేపీ మండలాధ్యక్షుడు యాతాలం చిన్నారెడ్డి, రిటైర్డ్ ఆర్డీవో గోనె గజ్జన్న, ఎన్ఆర్ఐ బాజీరావు, నాయకులు శివాజీరావుపటేల్, మారుతి, చిలిమ్‌కర్ గంగాధర్, కుష్టి మాజీ సర్పంచ్ రమేశ్, పెంటేవార్ ధశ్‌రథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ప్రణాళికతో చదివితేనే విజయం సాధ్యం

నిజామాబాద్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 25: విద్యార్థులు ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ప్రణాళికతో చదివితేనే విజయం సాధ్యమని నిజామాబాద్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి అన్నారు. పట్టణంలోని వాసవి పాఠశాల విద్యార్థుల వీడ్కోలు వేడుకలను స్థానిక ఆర్కే కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల విద్య ఎంతో కీలకమని భవిష్యత్ నిర్మాణానికి ఈ దశ ఎంతో కీలకమని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రతి విద్యార్థి నెరవేర్చుకొని పాఠశాల, తల్లి దండ్రులు, సమాజానికి గుర్తింపును తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సైకాలజిస్ట్ శ్రీనివాస్, డెరెక్టర్ లింగా రెడ్డి, కరస్పాండెంట్ పోతారెడ్డి, సెక్రటరీ జగదీష్ రెడ్డి, అడ్వైజర్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ట్రోఫీని అందుకుంటున్న విజేత మిలన్ జట్టు

క్రీడలతోనే ఐక్యతా భావం

భైంసాటౌన్, ఫిబ్రవరి 25 : క్రీడలతోనే యువతలో ఐక్యతాభావం పెంపొందుతుందని అనసూయ పవార్ ట్రస్ట్ సభ్యులు శివాజీ పటేల్ అన్నారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేగాం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. విజేతగా నిలిచిన భైంసా మిలన్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 30 వేల నగదును బహుమతిగా అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన దేగాం జట్టుకు రూ.15 వేల నగదును అందజేశారు. ఎంపీపీ అబ్దుల్ రజాక్, విశ్వనాథ్ పటేల్, సుభాష్ పటేల్, చంద్రకాంత్ పటేల్, నందకుమార్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు హాజరైన నిర్మల్ కవులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 25: హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఆదివారం తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర మహాసభలకు నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు కవులు, రచయితలు హాజరయ్యారు. వీరిలో జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హన్మంతు, ప్రధాన కార్యదర్శి వెంకట్, కవులు అప్పాల చక్రధరి, తుమ్మల దేవురావు, వెంకటరమణ, సుమతి, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 25: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కవిత్వం పోటీల్లో నిర్మల్ జిల్లాలోని జేవీఎన్ఆర్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న రింజిమ్ రాష్ట్ర స్థాయిలో రెండో బహుమతి సాధించిందని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినికి ఈ నెల 28న వరంగల్ రీజియన్ సైన్స్ సెంటర్‌లో బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని రింజిమ్, గైడ్ టీచర్ అవినాష్‌ను డీఈవో రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మణికుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్ఐకి సన్మానం

పెంబి, ఫిబ్రవరి 25: పెంబి ఎస్ఐగా శనివారం బాధ్యతలు తీసుకున్న హన్మండ్లును పెంబి మండల ఆదివాసీ నాయకులు ఆదివారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మాడవి సుంగు, వెడ్మ శేఖర్, రాము, తెజు తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న ప్రభుత్వ ఆదేశాలు

విద్యుత్ శాఖ ఉద్యోగుల అప్రమత్తం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 25: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్‌శాఖ అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. విద్యుత్ సరఫరాలో అనాధికారికంగా కోతలు విధిస్తే విధుల నుంచి తొలగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించడమే కాకుండా ముగ్గుల అధికారులను సస్పెండ్ చేయడంతో జిల్లాలో విద్యుత్ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో రబీ సీజన్‌లో సాగు చేసిన మొక్కజొన్న, వేరుశనగ, జొన్న, వరి పంటలకు విద్యుత్‌ను రైతులు అధిక మొత్తంలో వినియోగిస్తుండడంతో వారం రోజుల్లోనే డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం నిర్మల్ జిల్లాలో 66,500 వ్యవసాయ పంపుసెట్లు ఉండగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న కరెంటులో కోతలు విధించడంతో విద్యుత్ వినియోగించుకుంటున్న రైతులకు ఇబ్బంది తప్పడం లేదు. గతంలో నిరంతర విద్యుత్ ఇవ్వడం వల్ల రైతుల పొలాల్లో మోటరు, నీళ్లు నిరంతరంగా పోయడంతో సాగుకు ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు కరెంటు పోవడం వల్ల మళ్లీ కరెంటు వస్తే అదే భూమిని తడపాల్సి రావడంతో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. జిల్లాలో వారం రోజుల క్రితం వరకు 3.9 మిలియన్ యూనిట్ల విద్యుత్ వాడకం ఉండగా, అది ప్రస్తుతం 4.5 మిలియన్ యూనిట్లకు చేరుకుందని తెలుస్తున్నది. గతేడాది మే నెలలో 4.4 మి.మీటర్ల విద్యుత్ వినియోగమే ఇప్పటివరకు గరిష్ఠం. ఫిబ్రవరిలోనే అంతకుమించి విద్యుత్ వినియోగం జరగడంతో విద్యుత్ శాఖ అధికారులు డిమాండ్‌కు తగ్గ సరఫరా చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో విద్యుత్ కోతల కారణంగా రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు నీరందక ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రస్తుతం కోతలు రైతులకు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యుత్‌శాఖ అధికారులు పంటలు ఎండిపోకుండా క్షేత్రస్థాయిలో ఎక్కడ ఎంత విద్యుత్ అవసరమో అంచనా వేస్తూ సరఫరా అయ్యే విధంగా చూస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులకు సెలవులు రద్దు చేసి మరమ్మతులను తక్షణం చేపట్టే విధంగా ఆదేశాలు ఇస్తున్నారు. జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ జయంత్‌రావుచౌహాన్ ఇప్పటికే మూడుసార్లు సమీక్ష నిర్వహించి రబీ సీజన్‌లో పంటలకు విద్యుత్ కోత లేకుండా చూడాలని ఆదేశించినప్పటికీ, సాంకేతిక లోపం కారణంగా ఏదైనా సమస్య తలెత్తితే ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉంటాయోననే ఆందోళన ఆ శాఖ సిబ్బంది వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

బాగులవాడ కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 25: నిర్మల్ పట్టణంలోని బాగులవాడ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లం భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కొక్కుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గుద్దేటి అరవింద్, కోశాధిరిగా జగదీష్, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనర్సయ్య, తిరుమలేష్, ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా మూట గణేశ్, చిలుక దశరథ్, సాంస్కృతిక కార్యదర్శిగా ఐట్ల ప్రవీణ్, సలహా సభ్యులుగా, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షుడు పేర్కొన్నారు. కొత్త కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

ఆదుకుంటున్న 'ఆత్మ నిర్భర్'

- ముచ్చటగా మూడో విడుత పంపిణీకి సిద్ధం
- వీధి వ్యాపారులకు భరోసాగా కేంద్రప్రభుత్వ పథకం

భైంసా, ఫిబ్రవరి, 25 : మున్సిపాలిటీలో వీధి వ్యాపారం చేసే వారికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ పథకం ఆదుకుంటుంది. కరోనా కారణంగా కుదేలైన చిరువ్యాపారాలను బలోపేతం చేసి, వ్యాపారులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే రెండు విడుతల్లో రుణాలు అందించింది. అయితే రెండు విడతల్లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన వారికి మూడో విడుతలో రూ. 50 వేల చొప్పున ఇస్తున్నారు.

మూడేండ్ల నుంచి..

మూడేళ్ల క్రితం కరోనా ప్రబలడంతో చిరు వ్యాపారాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యాపారులకు వడ్డీ లేకుండా రుణాలు అందజేయాలని నిర్ణయించింది. తొలివిడుతలో 2722 మందికి రూ. 10 వేలు, రెండో విడుతలో 1778 మందికి రూ. 20 వేలు, మూడో విడుతలో 536 మందికి రూ. 50 వేల రుణం ఇవ్వడం ప్రారంభించారు.

వీధి వ్యాపారులకు అండగా..

మున్సిపాలిటీలో అర్హులైన వీధి వ్యాపారుల కు రుణాలు ఇచ్చేందుకు మెప్మా ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాం. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ పథకం వీధి వ్యాపారులకు అండగా నిలుస్తున్నది. మూడో విడుతలో 536 మందికి ఇస్తున్నాం.
-వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్

అమ్మవారి సన్నిధిలో మాధవానంద స్వామి

బాసర, ఫిబ్రవరి 25 : బాసర సరస్వతీ అమ్మవారిని ఆదివారం మాధవానంద పీఠాధిపతి మాధవ నంద సరస్వతి స్వామి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సంప్రదాయంలో అధికారులు, పూజారులు ఆహ్వానం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఆంక్షలు ఎత్తివేయాలని వినతి

ఉట్నూర్, ఫిబ్రవరి 25 : కవ్వాల్ అభయారణ్యంలో అటవీ ఆంక్షలు ఎత్తివేసేలా చూడాలని అటవీ ఆంక్షల ఎత్తివేత కమిటీ జన్నారం మండల నాయకులు ఆదివారం ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌ను ఆదివారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీనిచ్చారని నాయకులు పేర్కొన్నారు.

ఈజీఎస్ పనులకు డీసీసీబీ డైరెక్టర్ భూమి పూజ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 25 : రాజకీయ నాయకునికి కక్షసాధింపు ధోరణి ఉండొద్దని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత అంద రూ తన ప్రజలే అనుకొని అభివృద్ధి చేయాలని డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని లాండసాంగిలో రూ.3 లక్షలతో చేపట్టే సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, రవి, ముకిమ్, సుదర్శన్, గజానంద్, విఠల్, గ్రామస్తుల